ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో పర్యటిస్తున్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబీయోతో మన విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ ఈరోజు ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

2. ఒకప్పుడు రక్షణ దిగుమతులు అత్యధికంగా జరిపిన భారత్ ఇప్పుడు అతి పెద్ద ఎగుమతిదారుగా పేరు గడిస్తోందని రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

3. విబి-జి రామ్ జి చట్టం 2025 కింద ప్రభుత్వం ముసాయిదా నిబంధనలపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియచేయాలని ప్రభుత్వం కోరింది.

4. ఐపీఎల్ క్రికెట్ లో ఈరోజు ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ తోనూ, కోల్ కత్తా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తోనూ తలపడతాయి.

---------------------------------

**MORN. JAISHANKAR RUBIO MEET**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో ద్వైపాక్షిక సమావేశం జరపనున్నారు. ఈ సందర్భంగా వారు ప్రాంతీయ, ప్రపంచ శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలతో పాటు విస్తృత శ్రేణి అంశాలపై చర్చించే అవకాశం ఉంది. క్వాడ్ (Quad) విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రూబియో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం నిన్న భారతదేశానికి చేరుకున్నారు. ఆయన నిన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రక్షణ,

వ్యూహాత్మక సాంకేతికతలు, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన భద్రత, కనెక్టివిటీ, విద్య ప్రజల మధ్య సంబంధాలతో కూడిన విస్తృత శ్రేణి రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో సాధిస్తున్న నిరంతర పురోగతిని వివరించారు. ప్రపంచ సంక్షేమం కోసం భారతదేశం, అమెరికాలు కలిసికట్టుగా పనిచేయడం కొనసాగిస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. శాంతి ప్రయత్నాలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు చర్చలు, దౌత్యం ద్వారా వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే పిలుపును మరోసారి గుర్తుచేశారు. పశ్చిమ ఆసియాలోని పరిస్థితులతో సహా వివిధ ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై అమెరికా దృక్పథాన్ని సెక్రటరీ రూబియో పంచుకున్నారు. అమెరికాకు భారతదేశం ఒక అత్యంత కీలకమైన భాగస్వామి అని ఆయన పేర్కొన్నారు. మా ప్రతినిధి అందిస్తున్న సమాచారం ప్రకారం, మే 26న క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వోంగ్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మోటెగి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు పాల్గొంటారు. స్వేచ్ఛా, పారదర్శక ఇండో-పసిఫిక్ కోసం క్వాడ్ యొక్క విజన్‌కు అనుగుణంగా, ప్రాధాన్యత రంగాలలో క్వాడ్ సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై వారు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న క్వాడ్ కార్యక్రమాల పురోగతిని సమీక్షించడంతో పాటు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఇటీవలి పరిణామాలు ఉమ్మడి ఆసక్తి ఉన్న ఇతర అంతర్జాతీయ అంశాలపై చర్చిస్తారు.

**NSD**

---------------------------

**Piyush Goyal**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో బోయింగ్ కంపెనీ గ్లోబల్ పబ్లిక్ పాలసీ అండ్ కార్పొరేట్ స్ట్రాటజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జెఫ్ షాకీతో సమావేశమయ్యారు. విమానయాన ఏరోస్పేస్ తయారీ రంగాలలో భారత్-అమెరికా సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరుపక్షాలు చర్చించినట్లు మంత్రి గోయల్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. మెయింటెనెన్స్, రిపేర్

అండ్ ఓవర్‌హాల్ (MRO) అవకాశాలను అభివృద్ధి చేయడం, నైపుణ్యాభివృద్ధి, సప్లై చైన్ (సరఫరా గొలుసులు), ఆవిష్కరణలు  నమ్మకమైన గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ ఇంజనీరింగ్ హబ్‌గా భారతదేశ పాత్రను పెంపొందించడంపై కూడా ఈ సమావేశంలో చర్చలు జరిగినట్లు ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**RAJNATH- SHIRDI PLANT**

మహారాష్ట్రలోని షిరిడీలో ఉన్న సావ్లీ విహిర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన ఆర్టిలరీ షెల్ తయారీ ప్లాంట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్‌ను నిబే లిమిటెడ్ అభివృద్ధి చేసింది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సామంత్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, నిబే గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గణేష్ నిబే, డిఆర్‌డిఓ ఛైర్మన్ సమీర్ వి. కామత్  పలువురు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు భారతదేశం రక్షణ పరికరాల దిగుమతిదారుగా గుర్తింపు పొందిందని, అయితే రాబోయే సంవత్సరాల్లో దేశం రక్షణ ఉత్పత్తుల యొక్క ప్రధాన ఎగుమతిదారుగా అవతరిస్తుందని అన్నారు. రక్షణ రంగంలో ప్రైవేటు రంగ భాగస్వామ్యం ప్రస్తుతం 30 నుండి 35 శాతంగా ఉందని, భవిష్యత్తులో దీనిని 50 శాతానికి పెంచుతామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఒక కొత్త శకానికి ఆరంభంగా అభివర్ణించిన ఆయన, షిరిడీలో ఏర్పాటు చేసిన ఆర్టిలరీ షెల్స్ యూనిట్  ఇతర రక్షణ సౌకర్యాలను ప్రశంసించారు. ప్రైవేట్ పరిశ్రమల మద్దతుతో 5,000 కంటే ఎక్కువ రక్షణ పరికరాల జాబితాను సిద్ధం చేశామని, ఈ ఉత్పత్తులను ఇప్పుడు స్వదేశీ సాంకేతికతతో భారతదేశంలోనే తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. యుద్ధాల స్వభావం మారిపోయిందని, ఆవిష్కరణలు, ఉత్పత్తి సామర్థ్యాలు  బలమైన పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కలిగిన దేశాలే భవిష్యత్తును శాసిస్తాయని సింగ్ చెప్పారు.

**S/B – RAJNADH SINGH**

**NSD**

---------------------------

**MORN. G-RAM-G DRAFT RULES**

విస్తృత ప్రజా సంప్రదింపుల కోసం 'వీబీ-జీ రామ్ జి' చట్టం, 2025 కింద ప్రభుత్వం ముసాయిదా నిబంధనలను ప్రచురించింది. దీనిపై ఏ వ్యక్తి అయినా, భాగస్వామ్య పక్షాలు, సంస్థలు లేదా విద్యాసంస్థలు తమ అభ్యంతరాలను లేదా సూచనలను వచ్చే నెల 21వ తేదీ లోపు పరిశీలన కోసం సమర్పించవచ్చని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ 'వికసిత్ భారత్-గ్రామ్ జి' చట్టం.. 20 సంవత్సరాల నాటి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 స్థానంలో వస్తోంది. కొత్త చట్టం ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో చట్టబద్ధమైన ఉపాధి హామీని 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం దీని ముఖ్య లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనలు చట్టంలోని సెక్షన్ 33  ఇతర సంబంధిత నిబంధనలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఈ కొత్త చట్టం వేతనాల చెల్లింపు సకాలంలో, పారదర్శకంగా  జవాబుదారీతనంతో జరిగేలా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే నిర్దేశిత సమయంలోగా పని కల్పించని పక్షంలో నిరుద్యోగ భృతి అందించే నిబంధనను కూడా ఈ చట్టం కలిగి ఉంది.

**NSD**

---------------------------

**MORN.NADDA - NBEMS CONVOCATION**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ.. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో పాటు, ఆరోగ్య నిపుణులు  వైద్య నిపుణులకు శిక్షణ ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్' 23వ కాన్వొకేషన్ వేడుకలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మౌలిక సదుపాయాలు  ఇతర సౌకర్యాలు 'హార్డ్‌వేర్' లాగా పనిచేస్తే, వైద్యులు 'సాఫ్ట్‌వేర్' లాగా సేవలందిస్తారని నడ్డా నొక్కి చెప్పారు. దేశంలో ఎదుగుతున్న నిపుణులను గౌరవించడం ద్వారా, భారతదేశం తన ఆరోగ్య

సంరక్షణ వ్యవస్థ యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుతోందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ యువ వైద్యుల నైపుణ్యం, ఆవిష్కరణలు అంకితభావం దేశంలోని ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని నడ్డా ఉద్ఘాటించారు. 'వికసిత్ భారత్ మిషన్' (అభివృద్ధి చెందిన భారతదేశం) సాధించడంలో ఆరోగ్య రంగం ఆరోగ్యకరమైన భారతదేశం యొక్క విజన్ కీలక పాత్ర పోషిస్తాయని, అందువల్ల వైద్య నిపుణుల సహకారం దేశానికి ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

**(S/B-JP NADDA)**

**NSD**

---------------------------

**TCS FORCED CONVERSION CASE**

మహారాష్ట్రలోని నాసిక్ కోర్టులో టిసిఎస్ సంస్థకు చెందిన ఒక కార్యాలయానికి సంబంధించి వెలుగులోకి వచ్చిన లైంగిక దాడి బలవంతపు మతమార్పిడి ఆరోపణల కేసులో 1,500 పేజీల అభియోగ పత్రాన్ని (చార్జ్‌షీట్) దాఖలు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం చీఫ్ సందీప్ మిత్కే తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులైన మతీన్ పటేల్, నిదా ఖాన్, డానిష్ షేక్ తౌసిఫ్ అత్తార్ అనే నలుగురిపై నిన్న ఈ చార్జ్‌షీట్ దాఖలైంది. ఈ నేరాలతో సంబంధం ఉన్న మరో ఏడు నుండి ఎనిమిది మందికి సంబంధించిన అదనపు చార్జ్‌షీట్లను రాబోయే మూడు నాలుగు రోజుల్లో దాఖలు చేసే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**US SHOOTING**

వాషింగ్టన్‌లోని అమెరికా అధ్యక్ష భవన సముదాయం సమీపంలో పలు రౌండ్ల కాల్పుల శబ్దాలు వినపడటంతో ఒక్కసారిగా భద్రతా భయాలు నెలకొన్నాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా సంస్థలు వైట్ హౌస్ పరిసర ప్రాంతాలను తక్షణమే తమ ఆధీనంలోకి తీసుకుని

లాక్‌డౌన్ విధించాయి. ఈ గందరగోళ పరిస్థితుల మధ్య ఘటనా స్థలానికి సమీపంలో అనుమానితుడిగా భావిస్తున్న ఒక వ్యక్తిని అమెరికా సీక్రెట్ సర్వీస్ బలగాలు కాల్చిచంపగా, అక్కడే ఉన్న మరొకరికి గాయాలయ్యాయి.

**NSD**

**---------------------------**

**CRICKET-IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి లక్నోలోని ఏకనా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అజేయంగా సాధించిన 101 పరుగుల సెంచరీ మార్కుతో లక్నో సూపర్ జాయింట్స్‌పై పంజాబ్ కింగ్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈరోజు ఐపీఎల్‌లో రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్‌లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో మధ్యాహ్నం 3:30 గంటలకు ముంబై ఇండియన్స్‌తో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. ఇక రెండవ మ్యాచ్‌లో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఈ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది.

**NSD**

**---------------------------**

**MORN. JAISHANKAR RUBIO MEET**: External Affairs Minister Dr S Jaishankar will hold bilateral meeting with US Secretary of State Marco Rubio at Hyderabad House in New Delhi today.They are expected to discuss a wide range of issues, including issues related to regional and global peace and security. Secretary Rubio arrived in India yesterday on a four-day visit to participate in the Quad Foreign Ministers' Meeting. He called on Prime Minister Narendra Modi yesterday and briefed him on the sustained progress in bilateral cooperation across a wide range of sectors, including defence, strategic technologies, trade and investment, energy security, connectivity, education and people-to-people ties. Mr Modi asserted that India and the United States will continue to work closely for the global good. The Prime Minister reaffirmed India’s consistent support for peace efforts and reiterated the call for peaceful resolution of the

conflicts through dialogue and diplomacy. Secretary Rubio shared US perspective on various regional and global issues, including the situation in West Asia. He called India a vital partner to the United States. Our correspondent reports that the QUAD Foreign Ministers' Meet will be held on 26th of May. External Affairs Minister Dr. Jaishankar, Australia Foreign Minister Penny Wong, Japan's Foreign Minister Toshimitsu Motegi and US Secretary of State Marco Rubio will participate in the Meet. In keeping with the Quad vision for a Free and Open Indo-Pacific, they will exchange views on advancing Quad cooperation across priority areas, review progress on ongoing Quad initiatives, and reflect on recent developments in the Indo-Pacific region and other international issues of mutual concern.<>

**Piyush Goyal**
Commerce and Industry Minister Piyush Goyal met Executive Vice President , Global Public Policy and Corporate Strategy at Boeing Company, Jeff Shockey in New Delhi yesterday. In a social media post, Mr Goyal said that during the meeting both sides discussed measures on advancing India-US cooperation in aviation and aerospace manufacturing. He added that the meeting also followed discussions focused on developing Maintenance, Repair, and Overhaul opportunities, skilling, supply chains, innovation and growing India’s role as a trusted global manufacturing and engineering hub.

**RAJNATH- SHIRDI PLANT**: Defence Minister Rajnath Singh today

inaugurated the artillery shell manufacturing plant established at the Savli Vihir Industrial Estate in Shirdi, Maharashtra. The project has been developed by Nibe Limited. Maharashtra Chief Minister Devendra Fadnavis, Industries Minister Uday Samant, Chief of Defence Staff Anil Chauhan, Nibe Group Executive Director Ganesh Nibe, DRDO Chairman Samir V. Kamat and several other dignitaries attended the event. Speaking on the occasion, Defence Minister Rajnath Singh said that India was once known as an importer of defence equipment, but in the coming years, the country would emerge as a major exporter of defence products. He stated that private sector participation in the defence sector currently stands at around 30 to 35 percent and will be increased to 50 percent in the future. Describing the project as the beginning of a new era, he praised the artillery shells unit

and other defence facilities established in Shirdi. He further said that with the support of private industries, a list of more than 5,000 defence items has been prepared, and these products will now be manufactured within India using indigenous technology. Mr. Singh highlighted that the nature of warfare has changed, and countries possessing innovation, production capabilities, and strong industrial infrastructure will shape the future.

**MORN. G-RAM-G DRAFT RULES**: The government has published Draft

Rules under the VB-G RAM G Act, 2025, for wider public consultation. The Rural Development Ministry said that any person, stakeholder, organisation or institution may submit objections or suggestions on the draft Rules for consideration by the 21st of next month. ***The Viksit Bharat-G RAM G Act replaces the 20-year-old Mahatma Gandhi National Rural Employment Guarantee Act (MGNREGA), 2005. The new Act aims to enhance the statutory employment guarantee from 100 days to 125 days in a financial year. According to the Ministry, the draft Rules have been framed in accordance with section 33 and other relevant provisions of the Act. The new Act places strong emphasis on timely, transparent, and accountable wage payments. The Act also provides for an unemployment allowance if work is not provided within the stipulated time. The VB-G RAM G Act, 2025 was notified on the 11th of this month for commencement across all the States and Union Territories with effect from 1st July, this year.***

**MORN.NADDA - NBEMS CONVOCATION**: Health and Family Welfare

Minister, JP Nadda has said that along with healthcare infrastructure, training of health experts and medical professionals is equally important. He made these remarks while addressing the 23rd Convocation Ceremony of the National Board of Examinations in Medical Sciences in New Delhi yesterday. Mr Nadda emphasized that doctors serve as the software of the healthcare system, while infrastructure and other facilities function as the hardware for the nation. The Minister remarked that by honouring the country’s emerging specialists, India is shaping the future of its healthcare ecosystem. Mr Nadda emphasized that the expertise, innovation and commitment of these young doctors would play a vital role in addressing

the healthcare challenges of the nation and strengthening healthcare delivery systems across the country. He noted that the healthcare sector and vision of healthy India will play the central role in achieving the Viksit Bharat Mission, and therefore medical professionals' contribution is very important for the nation.

**(S/B-JP NADDA)**

**TCS FORCED CONVERSION CASE**: In Maharashtra, a 1,500-page charge

sheet has been filed before the court at Nashik in connection with the alleged sexual assault and attempted religious conversion case linked to a TCS facility in the city. According to SIT Chief Sandeep Mitke, the charge sheet was filed yesterday against four accused, Matin Patel, Nida Khan, Danish Shaikh and Tausif Attar. He said, additional charge sheets related to seven to eight persons connected to offences are expected to be filed within the next three to four days.

**US SHOOTING**: A major security scare has unfolded near the White

House after multiple gunshots were heard close to the presidential complex in Washington, prompting an immediate lockdown response from law enforcement agencies. The US Secret Service shot down a person, reportedly the suspect, near the scene while a bystander was also struck during the chaos.

**<><><>**

**CRICKET-IPL**: In IPL Cricket, riding on an unbeaten 101 runs by skipper

Shreyas Iyer, Punjab Kings defeated Lucknow Super Giants by 7 wickets at Ekana Cricket Stadium in Lucknow last night. There are two fixtures today. In the first match, Mumbai Indians will take on Rajasthan Royals at Wankhede Stadium in Mumbai at 3.30 in the afternoon. In the second match, Kolkata Knight Riders will clash with Delhi Capitals at Eden Gardens, Kolkata. The match is scheduled to begin at 07.30 this evening.